
HAPPY BIRTHDAY
LEADER
8th NOV 2024
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
గౌ॥శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు
అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి
పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి
యశస్విని రెడ్డి
ఎమ్మెల్యే, పాలకుర్తి నియోజకవర్గ
పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక






## తాటాకు చప్పుళ్లకు..

# అదిరేది లేదు బెదిరేది లేదు



**: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**పాలకుర్తి ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : ఝాన్సీ రెడ్డి**

**డిసెంబర్ నాటికి రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలుచేసి తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం..**

**రైతు భరోసా పంట పెట్టుబడి హామీని ఆరు నూరైనా అమలు చేసి తీరుతాం...**

**రైతులెవ్వరు అధైర్య పడవద్దు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చి తీరుతాం..**

**వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండో రాజధానిగా తీర్చి దిద్దుతాం..**

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి..**

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07** పట్టణ కేంద్రంలోని మహబూబాబాద్ రోడ్డు లో గల స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకేంద్రం నుండి పట్టణ పురవీధుల గుండా అభివాదం చేస్తూ తెలంగాణ సంస్కృతి నృత్యాలతో,డప్పు వాయిద్యాలతో మహిళలు తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు చిహ్నం అయినా బొనాలతో కోలాటం సాంస్కృతిక నృత్యాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి స్వాగతం పలుకుతూ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సభాస్థలి వరకు చేరుకున్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రు నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిసిసి ప్రెసిడెంట్ జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన హనుమండ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ భట్టు నాయక్ లతో పాటు పాలకవర్గం



డైరెక్టర్లచే ముఖ్య అతిథులు ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు అందజేశారు.

**గత ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం.**

**తటాకి చప్పులకి భయపడేదే లేదు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యంగా మారిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదకొండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,త్వరలో కూడా నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయని,అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద మున్సిపాలిటీగా ఉన్న తొర్రూరు పట్టణానికి మరో 20 కోట్లు రూపాయలు మంజూరు చేసి నియోజకవర్గంలో ఒక పాలిటెక్నిక్ కాలేజీ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని మంత్రి పొంగులేటిని కోరి అదేవిధంగా ఎమ్మెల్యే ఎన్నికల అప్పుడు మీరు ఎంతో కష్టపడి పని చేశారని,అందుకే మేము గెలుపొందామని,ఇప్పుడు స్థానిక సంస్థ ఎన్నికలు వస్తున్న కారణంగా మేము కష్టపడి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకొని గెలిపిస్తామని,పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంగా పనిచేసే ప్రజల మనలను పొందరని తెలిపారు.

**పదేళ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి చేస్తుంటే బదనాం చేస్తున్నారు..**

**రెవెన్యూ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవిన్యూ,సమాచార శాఖల మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన హనుమాండ్ల తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ బట్టు నాయక్,పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఏడు లక్షల పంతొమ్మిది కోట్లు

04లో..

## రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరితగతిన అందించాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**



వివరాలు 02లో..

## తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన పదవి ప్రమాణ స్వీకారం చేయించిన కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు

**మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి**



వివరాలు 04లో..

# బిజెపి సంస్థగతంపై రాష్ట్రస్థాయి వర్క్ షాప్

**కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైర్ అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**బిజెపి పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి**

**సభ్యత్వ కార్యక్రమాన్ని మరో కొన్నాళ్లు పొడిగింపు పొడిగింపు**

**వర్క్ షాప్ కు హాజరైన ఎంపీ లు, ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయి నేతలు**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 07



వచ్చే సాధారణ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే, ప్రజల పక్షాన పోరాటం చేయాలని, సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిజెపి నేతలకు పిలుపునిచ్చారు. బిజెపి సంఘటన్ పర్వ్ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ కార్యక్రమాన్ని కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రాజరాజేశ్వరి గార్డెన్ లో రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తో పాటు, ఓబీసీ జాతీయ మోర్చా డాక్టర్ కే. లక్ష్మణ్, ఎంపీలు డీకే అరుణ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లు వెంకట్రాంరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నేతలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... సంస్థాగతంగా బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం మూసి, రైతులు, విద్యుత్ సమస్యలపై బిజెపి పోరాటం చేస్తుంది. బూత్ స్థాయి నుండి భాజపా ను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ధాన్యం కొనుగోలు ను కేంద్రమే భరిస్తుంది. రాష్ట్రం భాధ్యత రహితంగా వ్యవహరిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి కానీ పనులు గడప దాటవని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బిజెపి అన్ని గ్రామాలు,మండలాలు,జిల్లాల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకం గా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది. బిజెపి క్రియాశీల సభ్యత్వల నమోదు కార్యక్రమాన్ని పొడిగిస్తున్నము..మరికొన్నాళ్లు సభ్యత్వ నమోదు చేపట్టాలి. ఇప్పటికే కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పోయింది. బి అర్ ఎస్ ఇప్పటికే తెలంగాణ ప్రజల విశ్వాసం కోల్పోయిందాని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ నాయకులు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ, భానుక నర్మద మల్లికార్జున్, బి.ఎన్ శ్రీని వాస్, స్థానిక బిజెపి నేతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

హనుమకొండ(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07

పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిశోర్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరితగతిన అందించాలి

**పెండింగ్లో ఉన్న ఇరిగేషన్, పంచాయతీరాజ్, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి**

**జిల్లాలో ఇంటిగ్రేటెడ్ హై స్కూల్స్, రెండు పడకల గదుల నిర్మాణం, కోసం ప్రతిపాదనలు వెంటనే పంపాలి**

**అధికారులు అంకితభావంతో పని చేయాలి**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07

గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూర్ మండల కేంద్రం, మహబూబాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు, దంతాలపల్లి మండలం కేంద్రంలోని సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, అనంతరం జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకాలకు సర్టిఫై చేసి కొనుగోళు చేయలన్నారు, గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలని, పాలకుర్తి పరిధిలోని ఇరిగేషన్ రిజర్వాయర్లు, కెనాల్లు, ఏదైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలని కొత్త పనులకు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపాలన్నారు, గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగాలలో పెండింగ్లో ఉన్న పనులు,ను వెంటనే పూర్తి చేయాలని సిసి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, మహబూబాబాద్ జనగామ జిల్లా పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరుకి స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు వెంటనే పంపాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశించారు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భూ అక్రమణాలను గుర్తించి సంబంధిత వారికి నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు,జిల్లాలో రెండు పడకల గదుల నిర్మాణం ఎన్ని సిద్ధంగా ఉన్నాయో గుర్తించి పంపిణీకి సిద్ధం చేయాలని, మిగతా అవసరమైన రెండు పడకల గదులకు నిర్మాణం కు ప్రతిపాదనలు పంపాలని సూచించారు, క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు, అధికారులు విధులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామన్నారు,ప్రజలకు అందించే సేవలపై స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు సూచనల మేరకు విధులు నిర్వహించాలని, మంత్రి అధికారులకు సూచించారు,ప్రజలకు విద్యుత్, త్రాగునీరు, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత అధిక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు,ఈ సమీక్ష సమావేశంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ జనగామ జిల్లా కలెక్టర్లు అద్వైత్ కుమార్ సింగ్, రెజ్వన్ భాషా షేక్, తదితర సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ కి సవాల్ విసిగిన ఎమ్మెల్యే కేటీఆర్

**టార్గెట్ నామీద కాదు. నువ్వు ఇచ్చిన హామీల మీద పెట్టు**

**నా మీద వచ్చి రాని రాతలు రాస్తే నాకేం ఫరక్ పడదు**

**గ్రాసిప్స్ పక్కనపెట్టి గవర్నర్స్ మీద ఫోకస్ పెట్టు**

**రేవంత్ రెడ్డి నీ చర్యల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుంది**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నిర్వహించలేక ప్రతిపక్షం పై కేసులు పెడితే పక్కకు జరుగుతారనుకుంటున్నాడు కావచ్చు అలాంటి ముచ్చటే లేదు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు నెరవేరే దాకా ప్రతిపక్షం ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటుంది,

నేను చేయబోయే పాదయాత్రను ఆపాలని నా మీద కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందాలంటే నాకేం ఫరక్ పడదు టార్గెట్ పెట్టాల్సింది నామీద కాదు నువ్విచ్చిన హామీల మీద రైతులకు రైతుబంధు మీద టార్గెట్ పెళ్లయిన వారికి తులం బంగారం మీద టార్గెట్ రైతుల ధాన్యం కొనుగోలు మీద టార్గెట్ 6 గ్యారంటీ ల మీద టార్గెట్ ఉండాలి కానీ నా మీద కాదని కేటీఆర్ రేవంత్ కి సవాల్ విసిరారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం, వంట మనుషులు అవగాహన,శిక్షణ

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 7



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల యందు గిరిజన సంక్షేమ శాఖ నాగర్ కర్నూల్ జిల్లా లో పనిచేస్తున్న ఏఎన్ఎం, వంట మనుషులు (కూక్) నాకు ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి, డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్ పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు అందరూ మీరు నిర్వహిస్తున్న విధులను మనస్ఫూర్తిగా పనిచేస్తే ఏదైనా సాధించవచ్చని తెలియజేశారు ఏ జిల్లాలో లేని విధంగా నాగర్కర్నూల్ జిల్లా ముందుకు తీసుకెళ్లాలని సూచించడం జరిగినది. మీరు అత్యంత బాధ్యతతో పని చేస్తే ఎలాంటి సమస్యలు వచ్చిన దాని అధిగమించవచ్చని తెలియజేశారు. మీరు ప్రతిరోజు విద్యార్థుల ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి వారి వారి అంటున్న తరగతి గదుల్లో వెళ్లి తెలుసుకోవాలని అదేవిధంగా విద్యార్థులకు జ్వరము జలుబు ఏ ఇతర రోగాల బారిన పడిన సంబంధించిన పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ సలహా సూచనలతో వారికి వైద్యం అందించాలని సూచించడం జరిగినది. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నాగర్కర్నూల్ జిల్లా ట్రైనింగ్ కార్యక్రమాన్ని పెట్టుకున్నము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని మీద జిల్లాల వారు కూడా ఈ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వర్కర్ల గురించి మాట్లాడుతూ ఇప్పటివరకు మన డిపార్ట్మెంట్ ముందు వర్కర్లే ముఖ్యమైన పాత్ర వహిస్తారని ఎందుకంటే పిల్లలను బాధ్యత విధంగా తల్లిదండ్రుల లాగా చూసుకునేది మీరేనని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు రోగాల బారిన పడకుండా ఉండాలంటే ముందుగా హాస్టల్ శుభ్రంగా ఉండాలని సూచించారు. ప్రతి దగ్గర సమస్యలు ఉంటాయి కానీ దానిని పరిష్కరించే విధానము కూడా మన దగ్గరనే ఉంటుంది కాబట్టి ఇలాంటి సమస్యలు లేకుండా మీరు ముందుకు వెళ్లాలని సూచించడం జరిగినది.అదేవిధంగా మీరు మీ హక్కుల కోసము పోరాడండి కానీ మీరు చేసే పని నాణ్యత పాటించండి అని తెలియజేశారు. నేను ఏ జిల్లాకు వెళ్లినా ఆ జిల్లాల్లో ఉన్న అన్ని రాష్ట్రాలు మరియు పాఠశాలల్లో పని చేస్తున్న అన్ని వర్గాలతో పాటు విద్యార్థులు బాగుండాలని దే నా యొక్క ప్రయత్నమని ఆ జిల్లా అన్నిటిలో ముందు ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా ఏఎన్ఎంలు మీ యొక్క పాఠశాలకు సంబంధించిన పీహెచ్సీలోని సీనియర్ డాక్టర్లు మరియు సీనియర్ నర్సులు ఏఎన్ఎంలు ఉంటారు వారిని మనము విద్యార్థులకు వైద్యము చేసే సమయంలో వారి సలహా సూచనలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. మరియు పాఠశాలలో ఏఎన్ఎం మరియు వర్కర్లు చేస్తున్న పనిలో శుభ్రతను చూసి తగిన సూచనలు ఇవ్వాలని తెలియజేయడం జరిగినది.

అదేవిధంగా ఏ సందర్భంగా డిఎంహెచ్ఓ తారా సింగ్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఏఎన్ఎం లందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ అందరి అదృష్టముతో మీరు విద్యార్థులకు సేవ చేసుకునే అవకాశం దొరికిందని దానితోపాటు మీకు ముందు ముందుగా మంచి భవిష్యత్తు ఉంటాదని ఆ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనసు పూర్తిగా మీ యొక్క వృత్తి ధర్మాన్ని నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఏఎన్ఎంలో మీరు ఉంటున్న రూమును శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆ రూమును చూడగానే ఒక వైద్యాధికారి రూము ఉన్నట్లు అనిపించాలని తెలియజేశారు. అదేవిధంగా మీ పాఠశాల ఆవరణంలో ఉన్నటువంటి వంటగది మరియు మూత్రశాలలు తరగతి గదులు అన్ని పరిశీలించి వాటిని శుభ్రంగా ఉండేటట్లు పాఠశాలలో ఉన్న వర్కర్లను చెప్పాలని తెలియజేశారు. మీ పాఠశాలలో మరియు వసతి గృహాల్లో విద్యార్థులకు రోగాల బారినబడినప్పుడు మీ స్థాయిలో ఉన్న వైద్యాన్ని చేసి తగ్గనియెడల సంబంధిత పి ఎస్ సి వైద్యాధికారికి సంప్రదించవలసినదిగా తెలియజేశారు మరియు మరియు ప్రతి పాఠశాలకు వైద్య ఆరోగ్య శాఖ నుంచి సంబంధించిన వైద్యాధికారులు వచ్చే చూస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ బిక్కు నాయక్, మధు,హనుమంతు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ఏ టి డి ఓ యాదమ్మ, నాగర్ కర్నూలు జిల్లా ఏ సి ఎం ఓ డి తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు లింగస్వామి, వసతి గృహ అధికారులు జె రాజేందర్ ఎం నాగరాజు వైద్య ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డిని సన్మానించిన మాటేడ్ కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, నూతనంగా బాధ్యతలు చేపట్టిన హనుమండ్ల తిరుపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాహంకాలి దేవేందర్, కాలువకొలను దినేష్ రాజ్, మహంకాళీ అశోక్, మహంకాళీ రామ్ చందర్, బుజ్జి వెంకన్న , వెంకన్న, గురువయ్య, ముత్తయ్య , ఐలయ్య, జగదీష్, సాధిక్, సందీప్ కార్యకర్తలు తదితరులున్నారు.

# అఖండ జ్యోతి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07





పాలకుర్తిలోని శ్రీ చండిక సమేత సోమేశ్వరాలయం గుట్టపై ఈ నెల 15న నిర్వహించనున్న అఖండ జ్యోతి దర్శనం వాల్ పోస్టర్ను రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో కలిసి తొర్రూరులో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు డివిఆర్ శర్మ, మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రజా లక్ష్యం

## ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 07

పెద్దవంగర మండల కేంద్రంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు,ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు



జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మీ ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320 బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300 రేటును నిర్ణయించిందన్నారు. సన్నాలకు అదనంగా 500 బోనాస్ లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు కేతి రెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, రంగు మురళి, పన్నీరు వేణు, ఓరిగంటి సతీష్ , గోపాల్,బీసు హరి కృష్ణ, సీతారాం నాయక్, ముత్యాల పూర్ణచందర్, గద్దల ఉప్పలయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తాటాకు చప్పుళ్ళకు అదిరేది లేదు బెదిరేది లేదు

(మొదటి పేజి తరువాయి)

అప్పు ఉన్న రైతు సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామని,ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,మహిళలకు ఉచిత బస్సు సర్వీసు అందిస్తున్నామని,పదేళ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్,బిజెపి బదనాం చేస్తున్నారని,గుడ్డ కాల్చి మీద వేసే పనిలో బావ బామ్మర్దులు ఉన్నారని,లక్షల రూపాయలు రైతు బంధు అక్రమం చేశారని,అదేవిధంగా నెల రోజుల్లో స్మార్ట్ కార్డును అందజేస్తామని,1,52,000 టెండర్లు పిలిచి 82,000 ఇండ్లు పూర్తి చేసి మొండి గోడలతో దర్శనం కేసీఆర్ పాలనకు నిదర్శనమని,రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,నెల రోజుల్లో పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేశామని,ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటున్నామని,ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు తీసివేయమని,ఇచ్చిన హామీలకు కట్టుబడి అహర్నిశలు కృషి చేస్తున్నామని,అన్ని వర్గాలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,దీపావళి తర్వాత బాంబులకు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని,గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తరుముకున్నట్టు ఉందని అన్నారు...

**తల తాకట్టు పెట్టయినా రుణమాఫీ చేస్తాం..**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు దేశచరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 27 రోజుల్లో రూ.18 వేల కోట్లను రైతులకు రుణమాఫీ చేసిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. రైతు రుణమాఫీని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నదని దుయ్యబట్టారు. తల తాకట్టు పెట్టయినా ఈ డిసెంబర్ లోపే మిగతా రూ.13 వేల కోట్ల రుణాలను మాఫీ చేయబోతున్నామని, ఆ రోజున కేటీఆర్, హరీశ్ రావు ఏ టైర్ కింద తలలు పెడతారని ప్రశ్నించారు. ఇప్పటికే ఓ సారి రైతు భరోసా ఇచ్చామని, మరోసారి రైతు భరోసా ఇవ్వబోతున్నామన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ భూములను అక్రమంగా తమ బినామీల పేర్లపై బదిలీ చేసుకుని గడిచిన పదేళ్లు రైతు బంధు నగదును వారి తొత్తులకు అప్పనంగా ఇచ్చారని ఆరోపించారు. త్వరలోనే ప్రతికుటుంబానికి ఓ సార్మ్ కార్డు ఇవ్వబోతున్నామని ఆ స్మార్ట్ కార్డే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కీలకం కాబోతున్నదన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను సవరిస్తూ 2024 కొత్త రెవెన్యూ చట్టాన్ని కొద్ది రోజుల్లో తీసుకురాబోతున్నా మన్నారు. ఈ నెలాఖరులోపే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, నెమరుగమ్ముల ప్రవీణ్ రావు, జాటోత్ నెహ్రూ నాయక్ రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, బిజ్జాల అనిల్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,లింగాల వెంకటనారాయణ గౌడ్, గంజి విజయ్ పాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,పట్టణ పార్టీ అధ్యక్షులు సోమ రాజా శేఖర్, మెరుగు మల్లేశం గౌడ్,కాందాడి అచ్చిరెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరదర్, గుండాల నరసయ్య, వివిధ మండలాల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తొర్రూరు పట్టణ వ్యాపార ప్రముఖులు పెరుమాండ్ల చక్రపాణి, సామా రామ్మూర్తి, దారం ప్రసాద్, బిజ్జాల శ్రీనివాస్, తదితర వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.



## నాగ్సాన్ పల్లి ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబురాలు

( నేటి ఫోకస్ న్యూస్ ) మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి / నవంబర్ 7:

సమగ్ర శిక్ష తెలంగాణ సహకారముతో జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబురాలలో భాగంగా ఈరోజు నాగ్సాన్ పల్లి ఉన్నత పాఠశాలలో సుమారు 40 మంది విద్యార్థులకు చెకుముకి పరీక్షను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాంకిషన్ మాట్లాడుతూ.. ఇలాంటి పరీక్షలు విద్యార్థులలో సైన్స్ పై ఆసక్తి, శాస్త్రీయ వైఖరులు అభివృద్ధి పెంపొదిస్తాయని తెలిపారు.ఈ పరీక్షను 8 వ,9వ మరియు 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుంది కనుక ప్రతి తరగతి నుండి ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను మండల స్థాయి కి పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నజీరుద్దీన్,శ్రీనివాస్,అశోక్ కుమార్.నర్సింలు,సిద్దేశ్వర్,రేఖ,ముజీబ్ లు పాల్గొన్నారు.

## తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన పదవి ప్రమాణ స్వీకారం చేయించిన కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు

### మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 07



మార్కెట్ కమిటీ చైర్మెన్ గా ఎన్నికైన సందర్భంగా హనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. గురువారం ప్రమాణ స్వీకార బాధ్యతల కార్యక్రమానికి హాజరై నన్ను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్, సిరిసిల్లా రాజయ్య, ఎంపీలు కడియం కావ్య పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు రామచంద్రు నాయక్ మురళీ నాయక్ గారు, నా వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న స్థానిక శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రాజారాంమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు ఆజన్మాం తం రుణపడి ఉంటానని మార్కెట్ అభివృద్ధికి రైతుల సంక్షే మానికి నిరంతరం కృషి చేస్తానని మా ధైర్యం మీరే అన్నం తగా తరలి వచ్చి నాకు ఆశీస్సులు అందించిన నా శ్రేయోభిలాషులకు, మిత్రులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు



## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి వెంకటేశ్వర కాటన్ మిల్ లో పత్తి కొనుగోలు ప్రక్రియ పరిశీలన

సంగారెడ్డి ప్రతినిధి, ( నేటి ఫోకస్ న్యూస్ )

సంగారెడ్డి జిల్లా వెంకటేశ్వర కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు పక్రియను పరిశీలించి రైతులతో సమస్యల గురించి ప్రత్యక్షంగా తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలను చేసారు ,అలాగే మిల్లు యాజమాన్యం వారు కూడా సరసమైన ధర చెల్లించాలని,లేని పక్షంలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సర స్వతి ,మార్కెట్ కమిటీ సెక్రెటరీ, %జణజ% ఛైర్మెన్ రాంరెడ్డి వివిధ గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి

ఖరీఫ్ సీజన్ పూర్తి కావడంతో రైతులు పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్లను మండలంలోని పేరికెడు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుంది అని ఆరు కాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్క రైతు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని రైతులకు తెలియజేశారు ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులుసంబంధిత అధికారులు పాల్గొన్నారు.